పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

- మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించాలి
- చొప్పదండి పట్టణంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

చొప్పదండి, అక్టోబర్ 28: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, ఎంపీపీ చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య-వినయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలో శనివారం ఎన్నికల ప్రచారంపై ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలన్నారు. చొప్పదండి నియోజకవర్గం బీఆర్ఎస్ హయాంలో ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పారు. నియోజకవర్గంలోని ఇతర పార్టీల నాయకులు సైతం బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించేలా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్లు వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, సర్పంచ్ దామెర విద్యాసాగర్ రెడ్డి, నాయకులు మచ్చ రమేశ్, సీపెల్లి గంగయ్య, భూమయ్య, నితీశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మల్లవ్వ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సతీమణి దీవెన

గంగాధర, అక్టోబర్ 28: గంగాధర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల ఉపాధ్యక్షుడు గంగాధర కుమార్ మాతృమూర్తి మల్లవ్వ ఇటీవల మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి దీవెన పరామర్శించారు. మల్లవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే, మంగపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లింగాల దుర్గయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరామర్శించారు. ఇక్కడ సర్పంచులు మడ్లపెల్లి గంగాధర్, తోట వేదాంతి-మహిపాల్, నాయకులు గంగాధర రఘు, యాద ప్రకాశ్, లింగాల నర్సయ్య, గాలిపెల్లి నర్సయ్య తదితరులున్నారు.

ఆర్థిక సాయం అందజేత

గంగాధర, అక్టోబర్ 28: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఎన్నికల ప్రచారం చేస్తున్న క్రమంలో కార్యకర్తలు పటాకులు కాల్చగా గ్రామానికి చెందిన పొత్తూరి శ్రీదేవి కాళ్లకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సతీమణి దీవెన చికిత్స కోసం రూ.5 వేలు పంపించారు. కాగా, శ్రీదేవికి శనివారం మాజీ సర్పంచ్ సిరిమల్ల చంద్రమోహన్ నగదు అందజేశారు. చికిత్సకు అయ్యే ఖర్చు పూర్తిగా తామే భరిస్తామని ఎమ్మెల్యే సతీమణి హామీ ఇచ్చినట్లు తెలిపారు. బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

రామడుగు, అక్టోబర్ 28: విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ సూచించారు. మండలంలోని గోపాల్‌రావుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిది, పదో తరగతి విద్యార్థులకు నవోదయ ప్రవేశ పరీక్షపై విద్యాలయం విద్యార్థులు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, నవోదయ విద్యా సంస్థలో సీటు లభించడం గొప్ప విషయమన్నారు. చొప్పదండి నవోదయ విద్యాలయంలో తొమ్మిది, పదకొండో తరగతిలో ప్రవేశానికి పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. నవోదయ విద్యాలయం అధ్యాపకుడు రాయుడు మాట్లాడుతూ, 2024-25 విద్యా సంవత్సరానికి తొమ్మిది, పదకొండో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం రుద్రారం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివరాలకు సెల్ నంబర్ 94903 95216, 99667 59402, 90304 26686లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో నవోదయ విద్యాలయం అధ్యాపకుడు హరిబాబు, ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, మంజుశ్రీ, రుద్రారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగనాథశర్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసిన రాజరాజేశ్వరి లయన్స్‌క్లబ్ చైర్మన్ శంకర్‌ప్రసాద్‌రెడ్డి, ఎంఈవో వేణుకుమార్

మొక్కల పంపిణీ

రామడుగు, అక్టోబర్ 28: మండలంలోని గోపాల్‌రావుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం కరీంనగర్ రాజరాజేశ్వరి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ జిల్లా చైర్మన్ రాళ్లబండి శంకర్ ప్రసాద్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్‌తో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బుర్ర సాయిలుగౌడ్, సభ్యులు సంపత్‌కుమారి, మల్లారెడ్డి, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు శైలజ, కొల్లూరిపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ప్రేంచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు మంజుల, శ్రీనివాస్, మంజుశ్రీ, దేవేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, జలపతిరెడ్డి, చంద్రశేఖర్, జ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాయిలు కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

ఎమ్మెల్యే పరామర్శ

బోయినపల్లి, అక్టోబర్ 28: బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రేగుల సాయిలు కూలీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం విద్యుదాఘాతంతో ఇల్లు పూర్తిగా కాలిపోగా ఆస్తినష్టం సంభవించింది. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వెళ్లి సాయిలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. తక్షణ సాయం కింద ఆ కుటుంబానికి రూ.25 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగినపల్లి ప్రేంసాగర్‌రావు, నాయకులు అజిత్‌రావు పాల్గొన్నారు.

వినోద్‌కుమార్, గంగులను కలిసిన సర్పంచ్

మంత్రి గంగులకు రామలింగేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేస్తున్న సర్పంచ్ మల్లేశం

గంగాధర, అక్టోబర్ 28: రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే సుంకె రవివంకర్‌ను వెంకంపల్లి సర్పంచ్ ముక్కెర మల్లేశం శనివారం కరీంనగర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలోని పురాతన పుణ్యక్షేత్రం రామలింగేశ్వర స్వామి ఆలయ చిత్రపటాన్ని మంత్రికి అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జ్ఞాన సరస్వతీ ఆలయంలో పల్లకీ సేవ

పల్లకీ సేవ నిర్వహిస్తున్న మహిళలు

చొప్పదండి, అక్టోబర్ 28: చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతీ ఆలయంలో పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. శనివారం చంద్రగ్రహణం ఉండడంతో పల్లకీ సేవ మధ్యాహ్నం నిర్వహించారు. అశేష భక్త జన సంద్రంలో జ్ఞాన సరస్వతీ లక్ష్మీదేవి లలితా దేవీని కొనియాడుతూ భక్తులు పల్లకీ సేవలో తరించారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి. శ్రీ భాష్యం నవ్య కుమార్, అర్చకుడు దీకొండ అభిరామ్ శర్మ భక్తులకు పూజల అనంతరం ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థికి సత్కారం

చొప్పదండి, అక్టోబర్ 26: చొప్పదండిలోని చైతన్య కళాశాలకు చెందిన గోస్కుల శ్రీనిజ నేషనల్ ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్‌రెడ్డి తెలిపారు. శ్రీనిజను శనివారం కళాశాల యాజమాన్యం సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్ వెంగళ హరిప్రసాద్, అధ్యాపకులు జగన్, ఆంజనేయులు, మౌనిక, స్వప్న, అనూష, రేఖ, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

రైతుల క్షేత్ర పర్యటన

గంగాధర, అక్టోబర్ 28: ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లోని వ్యవసాయ క్షేత్రాన్ని మండలంలోని హిమ్మత్‌నగర్, కొండన్నపల్లి రైతులు శనివారం సందర్శించారు. కూరగాయలు, పండ్లు, పూల మొక్కల పెంపకం, సేంద్రియ ఎరువుల వినియోగం, భూసార పరీక్షలు, నూతన వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకున్నారు. ఇక్కడ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రీత, ప్రాజెక్టు కోఆర్డినేటర్ దీప్తి, అరుణ, టెకోమో, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, నారెడ్డి శ్రీనివాస్, రమేశ్, రూప, సప్రంతి, మౌనిక, రైతుల పాల్గొన్నారు.

జీడిమెట్ల వ్యవసాయ క్షేత్రంలో రైతులు